మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

## ఉమ్మడి
## ఉత్తరాంధ్ర జిల్లాలు

బుధవారం | 14 | అక్టోబర్ | 2026 | పేజీలు : 08



## విశాఖ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీగా అన్నెపు నరసింహమూర్తి

**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** విశాఖ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీగా అన్నెపు నరసింహమూర్తిని నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ట్రాఫిక్ అడిషనల్ డీసీపీగా పని చేస్తున్న ఆర్.రాఘవేంద్రను తిరిగి ఇంటిలిజెన్స్ అడిషనల్ డీసీపీగా నియమించారు.

# అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో వీఎంఆర్డీఏ కీలకపాత్ర

### రూ.10 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్





2వ పేజీలో

**అనకాపల్లి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి నగర పరిధిలో వి ఎం ఆర్ డి ఎ అధ్వర్యంలో సుమారు రూ.10 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం ప్రారంభోత్సవాలు జరిగాయి. అనకాపల్లి కొత్తూరు వద్ద వి ఎం ఆర్ డి ఎ రూ.5.40 కోట్ల తో అభివృద్ధి చేసిన తెలుగు తల్లి పార్కును ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, అర్బన్ ఫైనాన్స్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, గవర కార్పోరేషన్ చైర్మన్ ఎం సురేంద్ర జేసీ శ్రీ సూర్యమన్

# ఆనందపురం జంక్షన్ విస్తరణ పనులకు భూమిపూజ



2వ పేజీలో

**ఆనందపురం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** ట్రాఫిక్ సమస్యలకు నెలవుగా మారిన ఆనందపురం జంక్షన్ అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రూ.81 లక్షలతో జంక్షన్ విస్తరణ పనులు చేపట్టామని చెప్పారు. భోగాపురం ఎయిర్పోర్టు ప్రారంభం కావడంతో ఆనందపురం జంక్షన్ పై ట్రాఫిక్ ఒత్తిడి బాగా పెరుగుతున్న నేపథ్యంలో జంక్షన్ విస్తరణ పనులు ప్రతిపాదించామని వెల్లడించారు. జంక్షన్ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్దేశించిన గడువులోగా విస్తరణ పనులు పూర్తి

# విశాఖలో 'ఆపరేషన్ గరుడ' మెరుపు దాడులు

- మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్‌లో భారీగా గడువు ముగిసిన మందుల గుర్తింపు
- ఎన్‌సీబీ, డ్రగ్స్ కంట్రోల్, ఈగల్ బృందాల సంయుక్త తనిఖీలు । ఎన్‌డీపీఎస్ స్టాక్ రిజిస్టర్ నిర్వహణలోనూ తీవ్ర లోపాలు





**విశాఖపట్నం, అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** నగరంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నార్కోటిక్ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు చేపట్టిన 'ఆపరేషన్ గరుడ'లో భాగంగా అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డులోని ప్రముఖ హోల్‌సేల్ ఎన్ ఆర్ ఎక్స్ మందుల దుకాణమైన మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ పై డ్రగ్స్ కంట్రోల్ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (), విశాఖ ఈగల్ () బృందాలు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించాయి. ఈ సంయుక్త ఆపరేషన్‌లో విశాఖపట్నం ఈగల్ రీజినల్ ఆఫీసర్, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఈగల్ ఇన్‌స్పెక్టర్ డా. కళ్యాణి, ఎన్ సి బి ఇన్‌స్పెక్టర్ కిరణ్ బాబు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వి . అభి ప్రియ

# అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో విఎంఆర్‌డిఎ కీలకపాత్ర

**ఒకటి తరువాయి**

పటేల్ లతో కలిసి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలుగు తల్లి పార్కు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ ఓ ఎస్ డి కృష్ణ నాయక్, సి ఈ వినయ్ కుమార్, ఎస్ ఈ రాంబాబు, డి ఎఫ్ ఓ రమణమూర్తి, ఎఫ్ఆర్ఓ శిరీష, ఈఈ రామరాజు, డి.ఈ. మురళీకృష్ణ , జోనల్ కార్యాలయ డి.సి.ఒ. జవహర్‌లాల్ నెహ్రూ , ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి తుంపాల వద్ద నూతనంగా రూ.4.40 కోట్ల తో నిర్మించిన కన్వెన్షన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గత రెండేళ్లలో వి ఎం ఆర్ డి ఎ ద్వారా సుమారు రూ.17 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరుపుకున్నామని, నిధులు మంజూరు చేసిన వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కు, అధికారులకు అభినందలు తెలిపారు. మరిన్ని నిధులు మంజూరు చేసి, అనకాపల్లి జిల్లా ను మరింత తీసుకుతీర్చిదిద్దాలని కోరారు. కొత్తూరు వద్ద సుమారు రూ.5.40 కోట్లతో అత్యాధునిక హంగులతో అందరికి అవసరమైన సదుపాయాలతో పార్కును తీర్చిదిద్దటం జరిగిందన్నారు. అలానే తుంపాల వద్ద మధ్య తరగతి, పేదలు శుభ కార్యక్రమాలు జరిపేందుకు అవసరమైన సదుపాయాలతో అందరికి అందుబాటులో ఉండేలా కన్వెన్షన్ సెంటర్ ను అందుబాటులో తీసుకురావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధిలో వీఎంఆర్‌డీఏ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పటానికి ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్‌తో రాష్ట్రంలో ఇటు సంక్షేమం, అటు అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు హాయంలో ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేనంతగా అన్ని ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్, మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు నారాయణ నేతృత్వంలో అన్ని నియోజకవర్గాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు భారీగా నిధులు కేటాయించటం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీఎంఆర్‌డీఏ మూడు జిల్లాల పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో రహదారులు, కాలువలు, తాగునీరు, కల్వర్టులు, వీధి దీపాలు, కన్వెన్షన్ సెంటర్లు, పార్కులు, సామాజిక భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం, పాయకరావుపేట, యలమంచిలి, చోడవరం, మాడుగుల వంటి నియోజకవర్గాల్లో అభివృద్ధి కోసం సుమారు రూ.120 కోట్ల వరకు కేటాయించటం జరిగిందన్నారు. అనకాపల్లిలో రావుగోపాలరావు ఆడిటోరియంను రూ.5.30 కోట్లతో అభివృద్ధి చేశామని, అదేవిధంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జోనల్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అనకాపల్లి నగర పరిధిలోని ప్రజల కల సాకారం చేసేలా కొత్తూరు వద్ద సుమారు 5 ఎకరాల స్థలంలో సుమారు రూ.5.40 కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో కూడిన పార్కును అందుబాటులోకి తీసుకువచ్చామని, మరో రూ.3 కోట్ల తో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు క్రీడలు, వ్యాయామం, వినోదం మరియు విశ్రాంతి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇక్కడ అదనంగా లాన్ టెన్నిస్ కోర్టు, స్కేటింగ్ రింక్, పికిల్‌బాల్ కోర్టు, ఓపెన్ ఎయిర్ థియేటర్, బాక్స్ క్రికెట్ టర్ఫ్, క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్, వెయిట్ లిఫ్టింగ్ బ్లాక్ వంటి నిర్మాణాలకు ప్రతిపాదనలు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా అన్ని నియోజకవర్గాల్లో మధ్య తరగతి వర్గాలకు అనుగుణంగా ఉండేలా కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణాలను చేపట్టేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని. ఇందులో భాగంగానే తుంపాల వద్ద రూ.4.50 కోట్లతో కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్వహణ వీఎంఆర్‌డీఏ పర్యవేక్షిస్తుందని, బుకింగ్ సదుపాయం కోసం ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రజలకు అవసరమైన పార్కు, కన్వెన్షన్ సెంటర్‌లను ఒకే రోజు ప్రారంభించుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఆనందపురం జంక్షన్ విస్తరణ పనులకు భూమిపూజ

**ఒకటి తరువాయి**

చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ డిప్యూటీ మేనేజర్ గోపీకృష్ణ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, గాడు వెంకటప్పుడు, బి.ఆర్.బి. నాయుడు, మీసాల సత్యనారాయణ, మహంతి శివాజీ, లొడగల వెంకట్రావు, గాడు చిన్ని కుమారి లక్ష్మీ, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, బంకు రాజు, శ్రీను, బోయి రమాదేవి, గరే సదానంద, కాకర రమణ, మొల్లి లక్ష్మణరావు, మన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో 'ఆపరేషన్ గరుడ' మెరుపు దాడులు

**ఒకటి తరువాయి**

పాల్గొన్నారు. తనిఖీల్లో భాగంగా షాపులో నిల్వలు, రికార్డులను పరిశీలించగా పలు తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి.

**తనిఖీల్లో వెల్లడైన కీలక లోపాలు**

విక్రయ నిల్వల్లోనే గడువు ముగిసిన 'రుమార్ఫ్' ఇంజెక్షన్లు: షాపులో విక్రయానికి సిద్ధంగా ఉంచిన ఇతర మందులతో పాటే గడువు ముగిసిన 'రుమార్ఫ్' ఇంజెక్షన్లను నిల్వ ఉంచినట్లు గుర్తించారు. బ్యాచ్ నంబర్ 839922803 కలిగిన 170 ఆంప్యూల్స్ గడువు జూన్ 2025 నాటికే ముగిసినప్పటికీ, వాటిని విక్రయ స్టాక్‌లోనే ఉంచడం గమనార్హం.

**ఆరేళ్లుగా తొలగించని 'ఫెంట్' ఇంజెక్షన్ల నిల్వలు:**

దుకాణంలో ప్రత్యేకంగా నిల్వ ఉంచిన భారీ పరిమాణంలోని 'ఫెంట్' ఇంజెక్షన్లను అధికారులు గుర్తించారు. బ్యాచ్ నంబర్ 36416 కలిగిన 530 ఆంప్యూల్స్ మందుల గడువు ఫిబ్రవరి 2020 నాటికే ముగిసింది. గడువు ముగిసి ఇన్నేళ్లు గడుస్తున్నా నిబంధనల ప్రకారం వాటిని ఎందుకు నాశనం చేయలేదు, ఎందుకు తొలగించలేదో లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని లైసెన్సుదారుని ఆదేశించారు.

**ఎన్‌డీపీఎస్ () స్టాక్ రిజిస్టర్‌లో నమోదు లోపాలు:**

చట్టప్రకారం అత్యంత పకడ్బందీగా నిర్వహించాల్సిన ఎన్‌డీపీఎస్ మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించగా అవకతవకలు బయటపడ్డాయి. ఈ నెల 3వ తేదీన జారీ చేసిన ఇన్వాయిస్ నంబర్ ఎం పి ఎన్ 0077, అలాగే అక్టోబర్ 7న జారీ చేసిన ఇన్వాయిస్ నంబర్ ఎం పి ఎన్ 0078ల ద్వారా పంపిణీ చేసిన ఎన్ డి పి ఎస్ మందుల వివరాలను లైసెన్సుదారుడు స్టాక్ రిజిస్టర్‌లో అసలు నమోదు చేయలేదని గుర్తించారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: అడిషనల్ ఎస్పీ హెచ్చరిక**

ఈ సందర్భంగా విశాఖపట్నం ఈగల్ రీజినల్ ఆఫీసర్, అడిషనల్ ఎస్పీ . శ్రీనివాసరావు మాట్లాడుతూ... అర్హత కలిగిన వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా లేదా మోతాదుకు మించి చీ=ఇ మందులను విక్రయించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. NRx మరియు చీఖూ మందుల విక్రయాలు పూర్తిగా సంబంధిత చట్టాలు, అధికారిక నిబంధనలకు లోబడి మాత్రమే జరగాలని తేల్చిచెప్పారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే లేదా అక్రమ వ్యాపారాలకు పాల్పడే మెడికల్ షాపులు, డిస్ట్రిబ్యూటర్లపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఈగల్ , ఎస్ సి బి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలేరియా నివారణపై ఆశా కార్యకర్తలకు అవగాహన

## అనుమానిత బాధితులకు రక్త నమూనాల సేకరణపై శిక్షణ




**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** మండలంలో సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా మలేరియా అధికారి తులసి హాజరై వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, వ్యాధి అనుమానితులను గుర్తించడం, వారికి రక్త నమూనాలు సేకరించే విధానాలపై అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి, మలేరియా అనుమానం ఉన్నవారికి సకాలంలో రక్త పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ, సకాలంలో చికిత్స అందించడం ద్వారా మలేరియా వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు. అనంతరం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలను తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మలేరియా నివారణపై విస్తృత అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఓ. శ్రీసాగర్, జిల్లా కన్సల్టెంట్ శ్రీనివాస్, సబ్‌యూనిట్ అధికారి పోతురాజు, హెల్త్ అసిస్టెంట్లు మధు, రాజుబాబు, పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏబులంలో కుసుమ పంట సాగుపై రైతులకు అవగాహన

## 25 ఎకరాల్లో సాగుకు ఉచితంగా విత్తనాల పంపిణీ



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** మండలంలోని ఏబులం గ్రామంలో రైతులకు కుసుమ పంట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ పాల్గొని, రైతులకు కుసుమ పంట సాగు ప్రాధాన్యతను వివరించారు. మండల పరిధిలోని రైతులను ప్రోత్సహించేందుకు 25 ఎకరాల్లో కుసుమ పంట సాగు చేయడానికి అవసరమైన విత్తనాలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ కైపు బయ్యపురెడ్డి రైతులకు కుసుమ పంట సాగు విధానాలపై అవగాహన కల్పించారు. కుసుమ సాగుకు అనువైన నేలలు, విత్తనాల ఎంపిక, కలుపు నివారణ, ఎరువుల వినియోగం, పంటలో నూనె శాతం వంటి ముఖ్యమైన అంశాలను వివరించారు. స్థానిక వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, అందుబాటులో ఉన్న తేమను బట్టి వివిధ రకాల నేలల్లో కుసుమ పంటను సాగు చేసుకోవచ్చని సూచించారు. కుసుమ పంట నుంచి లభించే నూనె ఆరోగ్యానికి, ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుందని శాస్త్రవేత్త వివరించారు. రైతులు పంట సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పంట కీలక దశల్లో నేలలోని తేమ, వాతావరణ పరిస్థితులు, పంట అవసరాలను బట్టి మూడు తడులు అందిస్తే మంచి దిగుబడులు పొందేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రాంతీయ పరిస్థితులకు అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న ఉచిత విత్తనాల సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని కుసుమ సాగుపై ఆసక్తి చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొండలరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ శరభన్న పడాల్, గ్రామ ఉద్యానవన సహాయకుడు పి. సింహాచలం, మదన్ మోహన్ పడాల్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చీడిగుమ్మలలో పీహెచ్‌సీ భవనానికి శంకుస్థాపన



**గొలుగొండ , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం లో - రూ. 1.93 కోట్లతో మినీ ఆసుపత్రి నిర్మాణం.. లాంఛనంగా పనులను ప్రారంభించిన స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సతీమణి పద్మావతి.. చీడిగుమ్మల గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వారి సతీమణి చింతకాయల పద్మావతి ఈ కార్యక్రమానికి విచ్చేసి, 1 కోటి 93 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఆసుపత్రి భవనానికి కొబ్బరికాయ కొట్టి, శిలాఫలకం ఆవిష్కరించి లాంఛనంగా పనులను ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో ఒక మినీ ఆసుపత్రి తరహాలో దీనిని నిర్మిస్తున్నామని, రాబోయే ఆరు నెలల్లో అంటే మార్చి నాటికి ఈ భవన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి తాము ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఒక్క చీడిగుమ్మల పంచాయతీ పరిధిలోనే గత రెండున్నరేళ్ల వ్యవధిలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టామని, గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం కోసం 2 కోట్ల 49 లక్షల రూపాయలు, శ్మశాన వాటికకు 10 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. నేడు శంకుస్థాపన చేసుకున్న 1 కోటి 93 లక్షల పీహెచ్‌సీ భవనంతో కలుపుకుని మొత్తంగా ఈ ఒక్క పంచాయతీకే 4 కోట్ల 52 లక్షల రూపాయల నిధులు అందించామని వివరించారు. గొలుగొండ మండల వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాల కోసం సుమారు 53 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన కోసం ఏకంగా సుమారు 575 కోట్ల రూపాయలు వెచ్చించామని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏడాదిలో గ్రామాల్లో రోడ్ల పక్కన మురుగు నీరు నిలవకుండా పూర్తి స్థాయిలో సిమెంట్ కాలువలు (డ్రైనేజీలు) నిర్మిస్తామని అయ్యన్నపాత్రుడు హామీ ఇచ్చారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధికి సహకరించి, పనులు చేయించగలిగే దమ్మున్న మంచి నాయకులను ఎన్నుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల టీడీపీ నాయకులు చిడిగుమ్మల కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ భీమిరెడ్డి సత్యనారాయణ, గ్రామ కమిటీ నాయకులు కామిరెడ్డి గోవిందు , వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చామగెడ్డ కిందవీధి గ్రామానికి త్వరలో మంచినీటి సౌకర్యం

### ఆర్డబ్ల్యూఎస్ కళ్యాణ్ బాబు



**గూడెంకొత్తవీధి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** మండలంలో వంచుల పంచాయతీ పరిధిలోని చామగెడ్డ కిందవీధి గ్రామంలో సుమారు 30 కుటుంబాలు, 150 మంది జనాభా ఏడాదిగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్థుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్ మాట్లాడుతూ, గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పిస్తామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, కాంట్రాక్టర్ రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్కే బీచ్‌లో రాత్రి వేళ బాణాసంచా

### పది మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు



**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆర్కే బీచ్ మరియు మెంటల్ హాస్పిటల్ రోడ్డులో రాత్రి సమయంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటూ కొంతమంది బాణాసంచా కాల్చడం జరుగుతుంది. దాని ఫలితంగా చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలకు రాత్రిపూట నిద్ర భంగం కలిగి అసౌకర్యం కలుగుతుండడం తో కొంతమంది ప్రజల పిర్యాదు మేరకు నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు గత రాత్రి అనగా తేదీ: 12/10/26 న ఆర్.కె బీచ్ లో పుట్టినరోజు వేడుకలు జరుపుకునీ బాణాసంచా కాల్చినటువంటి గాజువాక, అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాలకు చెందిన పదిమంది వ్యక్తులను త్రీ టౌన్ పోలీస్ వారు పట్టుకొని వారిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేయడం జరిగింది. ఇక నుండి ఎవరైనా రాత్రిపూట మెంటల్ హాస్పిటల్ రోడ్డు మరియు ఆర్కే బీచ్ ఏరియాల్లో, ఇతర జన సందోహ ప్రాంతాలలో ఎవరైనా బాణాసంచా కాల్చి, ప్రజలకు అసౌకర్యం కలిగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని నగర పోలీసులు హెచ్చరించారు.

# తారువలో అల్లు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర, బీపీ, షుగర్ వైద్య శిబిరం - 100 మందికి ఉచిత పరీక్షలు



**దేవరాపల్లి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి మండలం తారువ గ్రామంలో పేద ప్రజల కోసం తారువ టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజా సేవకులు అల్లు సరోజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది.దేవరాపల్లి ప్రభుత్వ హాస్పిటల్ ఉద్యోగి భవాని నేత్ర వైద్య నిపుణులు సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వందమంది ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలతో పాటు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు అందులో కంటి సమస్యతో బాధపడుతున్న 21 మందిని గుర్తించి వాళ్లని ఈనెల 28న ఉచితంగా విశాఖపట్నం కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ ఆపరేషన్ చేయించి మళ్ళీ గ్రామంలో విడిచిపెడతామని తెలిపారు. అలాగే గ్రామాల్లో బీపీ , షుగర్ వంటి వ్యాధులపై అవగాహన లేకపోవడంతో ఈ పరీక్షల వల్ల చాలా మందికి వ్యాధులు బయటపడ్డాయని, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వందలాది మంది గ్రామస్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకున్నారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కూల్ డ్రింక్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అల్లు సరోజ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. "గ్రామంలోని ప్రతి పేదవాడికి ఉచిత నేత్ర వైద్యం అందాలి. బీపీ, షుగర్ వంటి పరీక్షల కోసం పట్టణం వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే పరీక్షలు చేయించాము.

భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి టీడీపీ కార్యదర్శి ఎన్. వెంకటరావు, తారువ టీడీపీ నాయకులు ఆర్. అశోక్, ఆర్. సత్తిబాబు, సూరిబాబు, సిహెచ్.వెంకటరావు, రాము, కే. సూరిబాబు, బి.చిన్నమ్ము నాయుడు, కే. సూర్యనారాయణ, ఆర్. అచ్చిము నాయుడు, కే. శ్రీను, బి.గోవిందా ఎల్.ఎల్.బి తదితర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది ఏఎన్ఎం కొండమ్మ (కోమలి), ఆశా వర్కర్ జి. వెంకటలక్ష్మి వైద్య సేవలు అందించారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా శ్రీనివాసరావు చేస్తున్న సేవలకు గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది.

# అనంతగిరిలో ఘనంగా వైసీపీ జెండా ఆవిష్కరణ

## నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ



**అనంతగిరి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** మండలంలో కోనాపురం బొర్రా డాకాపురం ఎగువశోభ మండల కేంద్రంలో అనంతగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ నేతృత్వంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా వై ఎస్ ఆర్ పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించరు మండలంలోని వివిధ గ్రామాల నాయకులకు, వైఎస్సార్సీపీ క్రియాశీలక కార్యకర్తలకు అధికారికవై ఎస్ ఆర్ ఐడెంటిటీ (ఐడీ) కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు చాణక్య ఈ సందర్భంగా మాట్లాడుతూ. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడవే లక్ష్యంగా ఈ ఐడీ కార్డులను అందజేస్తున్నామని తెలిపారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ/పార్టీ సంక్షేమ ఫలాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని నాయకులు పేర్కొన్నారు రా నున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపిటిసిలు సర్పంచులు అభ్యర్థులకు పార్టీ కార్యకర్తలు ఎంపిక చేసినటువంటి వ్యక్తులకు పార్టీ టికెట్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మితుల శెట్టి నీలవేణి వైస్ ఎంపీపీ దూరు జయవర్ధిని మాజీ జెడ్పిటిసి దూరు గంగన్న దొర అనంతగిరి మండల పరిశీలకులు సేంబి సన్యాసిరావు ఫోరం అధ్యక్షులు పాంగి అప్పారావు మండల ప్రధాన కార్యదర్శి గుజ్జేల మధుసూదన్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.. ఎమ్మెల్సీ నర్తురామారావు, మాజీ ఎమ్మెల్యే ప్రియా సాయిరాజ్



**కవిటి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని చెప్పి ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మంగళవారం కవిటి మండల కేంద్రం లో వైసీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షులు కడియాల ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రామారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి విజయ పదంలో దూసుకెళ్లేందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అలాగే పార్టీ శ్రేణులు అంతా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాడుతు పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు అందరూ ఐక్యమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ ప్రియా విజయమ్మ. మాజీ ఎమ్మెల్యే సాయి రాజు. బద్రి ప్రకాష్. జయప్రకాష్. భీమసేను. నేతాజీ. తిలక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# మూడు రోజులుగా వెలగని వీధిలైట్లు

## చీకట్లోనే గొల్లగూడెం గ్రామస్తులు



**వి.ఆర్.పురం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలం రేఖపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గత మూడు రోజులుగా వీధిలైట్లు వెలగకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో వీధులన్నీ చీకటిమయంగా మారడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. వీధిలైట్లు పనిచేయకపోవడం వల్ల గ్రామంలో దొంగతనాలు జరిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట చీకటిని ఆసరాగా చేసుకుని దొంగలు ఇళ్లలోకి ప్రవేశించే అవకాశం ఉందని, ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. రేఖపల్లి పంచాయతీ కార్యదర్శి తక్షణమే స్పందించి, గొల్లగూడెం గ్రామంలో వీధిలైట్ల సమస్యను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామ పెద్ద మోడెం నరేష్‌తో పాటు గ్రామస్తులు సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఐబీఎం, మైటీ స్టార్టప్.. హబ్ అవగాహన ఒప్పందం

**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మైటీ) యొక్క ఒక కార్యక్రమమైన మల్టీ స్టార్టప్ హబ్ (ఎం ఎస్ హెచ్) ఐబిఎంతో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. ఐబీఎం యొక్క సాంకేతిక నైపుణ్యం, మార్గదర్శకత్వం, ఎంటర్‌ప్రైజ్ కలిసి పనిచేసే అవకాశాలు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు మరియు స్టార్టప్ వ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను స్టార్టప్‌లకు అందించడం ద్వారా భారతదేశపు డీప్ టెక్ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను వేగవంతం చేయడమే ఈ ఒప్పందం యొక్క లక్ష్యం.ఈ భాగస్వామ్యం మల్టీ స్టార్టప్ హబ్ యొక్క దేశవ్యాప్త ఆవిష్కరణల నెట్‌వర్క్‌ను మరియు ఐబీఎం యొక్క ఎంటర్‌ప్రైజ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్ , క్వాంటం కంప్యూటింగ్ నైపుణ్యాన్ని ఒకచోట చేర్చుతుంది. తద్వారా, అధిక సామర్థ్యం గల స్టార్టప్‌లు భారతదేశం, ప్రపంచ మార్కెట్ల కోసం సాంకేతికతలను నిర్మించడానికి, ధృవీకరించడానికి, విస్తరించడానికి సహాయ పడుతుంది. వినియోగదారులు, పెట్టుబడిదారులు, పరిశ్రమ నిపుణులతో ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ స్టార్టప్‌లు అనుసంధానం కావడానికి మార్గాలను విస్తరించడం ద్వారా ఇది భారతదేశంలో ఐబిఎం వెంచర్స్ కొనసాగిస్తున్న కార్యక్రమాలకు తోడ్పాటునిస్తుందని ఎమ్ ఎస్ హెచ్ సీఈవో డాక్టర్ పన్నీర్ సెల్వం మదన గోపాల్ తెలిపారు.

# నవరాత్రి సందర్భంగా 1370 కార్ల అమ్మకాలను నమోదు చేసిన స్పిన్నీ



**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** దసరా పండుగ దేవీ నవరాత్రులు సందర్భంగా భారత యూజ్డ్ కార్ ప్లాట్ ఫార్మ్ స్పిన్నీ దేశంలో 24 నగరాలలో 1,370 కార్ల అమ్మకాలను చేపట్టినట్టు ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఒక్క రోజు అమ్మకాలలో ఇది మునుపెన్నటి కంటే అధికం అని చెప్పారు. గత ఒక్క రోజు రికార్డు కంటే ఈ రోజు స్పిన్నీ అమ్మకాలు 1.7 రెట్లు అధికంగాను, గత సంవత్సరం నవరాత్రి మొదటి రోజు అమ్మకాల కంటే 96 శాతం అధికంగానూ జరిగాయన్నారు. ప్రతి 41 సెకన్లకు ఒక కారును అమ్మింది. మధ్యాహ్నం నుంచి, 1 గంట నుంచి 112 కార్లు అమ్మింది. ఇంటికి కారు తీసుకురావడం కోసం అనేక కుటుంబాలు పండుగ ప్రారంభం కోసం ఆగడంతో శ్రద్ధ్ మాసంలో కారు అమ్మకాలు నెమ్మదించాయని, లీడర్ బోర్డ్ ఎక్కడ ఉంది. మొత్తం అమ్మకాలలో 62 శాతం జరిగిన ఢిల్లీ ఎన్?సిఆర్, మహారాష్ట్ర, కర్నాటక బోర్డ్ లో అగ్ర భాగాన ఉన్నాయి. 180 కార్ల అమ్మకాలతో పూణే, మిగతా నగరాలన్నింటిలోకీ అగ్ర భాగాన నిలిచింది. ప్రతి 14 అమ్మకాలలో ఒకటిగా బాలెనో అన్నింటి కంటే ఎక్కువగా అమ్ముడుపోయిందని చెప్పారు. స్పిన్నీ మాక్స్ లగ్జరీ కార్లలో 33 శాతం బిఎండబ్ల్యు. అన్నింటి కంటే ఎక్కువగా తెలుపు రంగుని ఎంచుకున్నారు. ఇది 28 శాతం ఉండగా, దీని తరువాత గ్రే 22 శాతం, బ్లూ, సిల్వర్, ఎరుపు 12 శాతం చొప్పున ఉన్నాయి. అమ్ముడుపోయిన ప్రతి మూడు కార్లలో ఒకదానికి ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా మహిళా కొనుగోలుదార్లు 18 శాతంగా ఉన్నారు (బెంగుళూరులో 29 శాతం). అమ్ముడుపోయిన దాదాపు సగం కార్లు హాచ్ బ్యాక్స్ (55 శాతం). వీటి తరువాత ఎస్?యువిలు (26 శాతం), ఆ తరువాత సెడాన్ లు (14 శాతం). అన్నింటికంటే ఎక్కువగా బాలెనో అమ్ముడుపోయింది. దీని తరువాత గ్రాండ్ ఐ10, క్విడ్, స్విఫ్ట్, టియాగో ఉన్నాయని చెప్పారు.

# రేషన్ డీలర్ల కష్టాలు తీర్చండి - దేవరాపల్లి ఎమ్మార్వోకు 31 మంది డీలర్ల వినతి



**దేవరాపల్లి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ):** మండలంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేవరాపల్లి మండలానికి చెందిన 31 మంది రేషన్ డీలర్లు మంగళవారం తహసీల్దార్ పి. లక్ష్మీదేవికి వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వినతుల కార్యక్రమంలో భాగంగా ఈ వినతిపత్రాన్ని అందజేశారు. వారి ప్రధాన డిమాండ్లు:బియ్యం బస్తాలపై లిక్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని వృద్ధులు, దివ్యాంగులైన డీలర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చిన తర్వాతే అమలు చేయాలని కోరారు. డీలర్లకు ఇస్తున్న కమీషన్ ను కిలోకు రూ.1 నుంచి రూ.2 కు పెంచాలని దుకాణాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం నెలకు రూ.5 వేల గౌరవ భృతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కూలీల వేతనాలు, దుకాణాల అద్దె, విద్యుత్ బిల్లులు, పేపర్ రోల్స్ తదితర ఖర్చులను ప్రస్తుత తక్కువ కమీషన్ నుంచే భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ విధానాన్ని అమలు చేసే ముందు డీలర్ల ప్రతినిధులతో చర్చించి అవగాహన కల్పించాలని కోరారు. జీవో నంబర్ 5 ప్రకారం హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఈఎస్ఐ వైద్య సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మార్వోను కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మండలంలోని రేషన్ డీలర్లంతా ఐక్యంగా పోరాడతామని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో దేవరాపల్లి మండల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిటికిరెడ్డి స్వామినాయుడు, కార్యదర్శి వెత్సా రాజేష్, వెత్సా రమేష్, పసుమర్తి విశ్వేశ్వరరావు, గాలి సూర్యలక్ష్మి, బి. సతీష్, సూర్యనారాయణ, మిడతాడ శ్రీను, లక్ష్మి, శివపార్వతి, నాగమణి తదితరులు ఉన్నారు.

# అధినేత నమ్మకాన్ని నిలబెట్టుకుంటా - వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ):** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాపై ఉంచిన నమ్మకాన్ని, అప్పగించిన బాధ్యతను సంపూర్ణంగా నిలబెట్టుకుంటానని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. పార్టీ అధినేత తనపై ఉంచిన విశ్వాసాన్ని ఒక గొప్ప బాధ్యతగా, అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో, సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, జనసేన పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. 100 శాతం స్ట్రైక్ రేట్ లక్ష్యంగా జనసేన అభ్యర్థుల విజయమే ధ్యేయంగా ముందుకు సాగుతానని, పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, అధినేత ఆశయాలకు అనుగుణంగా పనిచేసి, తనకు అప్పగించిన బాధ్యతను సద్వినియోగం చేసుకుంటానని వంశీకృష్ణ శ్రీనివాస్ తెలియజేశారు.

# వెంకటరాజుపురంలో పల్లె నిద్ర కార్యక్రమం

## ఎన్నికల్లో ప్రశాంత వాతావరణానికి సహకరించాలి : ఎస్ఐ సత్యనారాయణ



**దేవరాపల్లి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి మండలంలోని వెంకటరాజుపురం గ్రామంలో మంగళవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎస్ఐ వి. సత్యనారాయణ గ్రామస్తులకు సంకల్పం, అభయ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, డ్రోన్ కెమెరాలతో నిఘా వంటి అంశాలను వివరించారు. అనంతరం ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ – రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ సంయమనం పాటించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామంలో ఎలాంటి గొడవలకు, వర్గ విభేదాలకు తావులేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. గ్రామంలోని సమస్యలు, శాంతి భద్రతల అంశాలపై గ్రామస్తులతో నేరుగా చర్చించి వారి సలహాలు, సూచనలు స్వీకరించారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, మద్యం అక్రమ రవాణా వంటి వాటికి సంబంధించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ పల్లె నిద్ర కార్యక్రమంలో దేవరాపల్లి పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ నగర పోలీస్ స్టేషన్లలో మూడవ విడత ఇన్ స్పెక్షన్ - గోపాలపట్నం స్టేషన్ ను సందర్శించిన సీపీ



**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** నగరంలో లా డ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతంగా ఉండేలా నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల నందు సీపీ మూడవ విడత ఇన్ స్పెక్షన్ ను చేపడుతున్న విషయం విదితమే. ఈ రోజు సాయంత్రం గోపాలపట్నం పోలీస్ స్టేషన్ (లా డ ఆర్డర్) ను సందర్శించి ఇన్ స్పెక్షన్ చేపట్టిన నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ . గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ గారు అధికారులు, సిబ్బంది విధులను సమీక్షించి, స్టేషన్ పరిసరాలు మొత్తం పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలో గల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి తగు చర్యలను సూచించారు. సిబ్బంది సమస్యలపై, అవసరమైన సదుపాయాలపై వారిని నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డులు అన్నీ సక్రమంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేయడం జరిగింది.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే

# ప్రాణ రక్షణ : విద్యార్థుల సదస్సులో అధికారుల పిలుపు

### డీఎల్ఎస్ఏ, విశాఖ నగర ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన సదస్సు




**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** రహదారి భద్రత ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతని, ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడం ప్రాణాలకే ప్రమాదకరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విశాఖ నగర ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. మంగళవారం లలితా జ్యువెలరీ సమీపంలోని స్కిల్ డెవలప్‌మెంట్ ఆడిటోరియంలో విద్యార్థులకు 'రహదారి భద్రత -- మోటారు వాహనాల చట్టం'పై విస్తృత స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 800 మంది స్కిల్ డెవలప్‌మెంట్ విద్యార్థులు హాజరయ్యారు.

**బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు తప్పనిసరి**

సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు, నగర ట్రాఫిక్ అదనపు ఉప పోలీసు కమిషనర్ (ఏడీసీపీ) ఎ. నరసింహమూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. శిరస్త్రాణం ఉ సీట్‌బెల్ట్: ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు నాణ్యమైన హెల్మెట్, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ ధరించడం తప్పనిసరి. మొబైల్ ఉ మద్యం నిషేధం: వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రాణాంతకమని హెచ్చరించారు. నియంత్రిత వేగం: మితిమీరిన వేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేయడం వంటి నిర్లక్ష్యపు చర్యలు అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉల్లంఘనులపై కఠిన చట్టపరమైన చర్యలు**

మోటారు వాహనాల చట్టం ప్రకారం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే విధించే భారీ జరిమానాలు, తీసుకునే న్యాయపరమైన చర్యల గురించి అధికారులు విద్యార్థులకు వివరించారు. చట్టం విధించే జరిమానాలకు భయపడి కాకుండా, తమ స్వంత భద్రత కోసమే నిబంధనలు పాటించాలనే స్పృహ ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. విద్యార్థులు తాము నిబంధనలు పాటించడమే కాకుండా తమ కుటుంబ సభ్యులు, మిత్రులలో కూడా రహదారి భద్రతపై చైతన్యం నింపే రాయబారులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ జోన్-1 ఏసీపీ ఎం. శ్రీనివాసరావు, ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్-1 సీఐ ఎం. శ్రీను, ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్-2 సీఐ ఎ. అమ్మినాయుడు, ద్వారకా ట్రాఫిక్ సర్కిల్ సీఐ ఎన్.వి. ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. "ట్రాఫిక్ నియమాలను పాటించండి -- మీ ప్రాణాలను కాపాడుకోండి" అనే నినాదంతో ప్రమాద రహిత విశాఖ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు.



# దమ్మల వీధిలో పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికల అవగాహన సమావేశం

### ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలు పోలీసులకు సహకరించాలి - డీఎస్పీ సీహెచ్ ధనుంజయ నాయుడు



**శ్రీకాకుళం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో శ్రీకాకుళం పట్టణంలోని దమ్మల వీధిలో గల సాయిరాం టెంపుల్ వద్ద ఉన్న సచివాలయ ప్రాంగణంలో శ్రీకాకుళం సబ్ డివిజన్ డీఎస్పీ ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు .ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడవద్దని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.గతంలో నేరాలకు పాల్పడినవారు, చెడు నడత కలిగిన వ్యక్తులపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని, అవసరమైన వారిపై చట్టప్రకారం బైండోవర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలు లేదా ఇతర అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాలు, వార్డుల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సమావేశానికి హాజరైన ప్రజలతో ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా, ప్రజాశాంతిని కాపాడుతూ, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐ పైడిపు నాయుడు, ఎస్ఐ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ వద్ద ఇరు వర్గాల ఘర్షణ - బీరు బాటిళ్లతో దాడి, నలుగురు అరెస్ట్



**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం నగరంలోని ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ సమీపంలో ఉన్న ఎస్ కే ఎం ఎల్ వైన్ షాప్ వద్ద ఈ నెల 11.10.2026 తేదీన మధ్యాహ్న సమయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. క్రైమ్ నంబర్: 291/2026 సెక్షన్లు: 109(1), 126(2) తో/ఎ 3(5) బి ఎన్ ఎస్. ఆరిలోవ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఆరిలోవ ప్రాంతానికి చెందిన ముల్లి దినేష్‌కు, అదే ప్రాంతానికి చెందిన పిన్నింటి సుధీర్, రాజోలు సుధాకర్, కొప్పర వంశీ, కందిన మోహన్‌లకు మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలో వైన్ షాప్ మొదటి అంతస్తులో ఇరు వర్గాలు బీరు బాటిళ్లతో పరస్పరం దాడి చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో ముల్లి దినేష్ బీరు బాటిల్‌తో రాజోలు సుధాకర్, కొప్పర వంశీలపై దాడి చేయగా, అనంతరం మిగిలిన నలుగురు కలిసి ముల్లి దినేష్‌పై బీరు బాటిళ్లు మరియు విరిగిన తలుపు ముక్కతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో ముల్లి దినేష్‌కు తలపై మరియు శరీరంపై రక్తగాయాలు కాగా, రాజోలు సుధాకర్, కొప్పర వంశీలకు కూడా తలపై రక్తగాయాలయ్యాయి. ఈ ఘటనపై ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. శ్రీనివాస్ గారు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముల్లి దినేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులో నిందితులుగా ఉన్న పిన్నింటి సుధీర్, రాజోలు సుధాకర్, కొప్పర వంశీ, కందిన మోహన్‌లను దర్యాప్తు అధికారైన ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హెచ్. వరహాల నాయుడు అరెస్ట్ చేసి, తదుపరి న్యాయపరమైన చర్యల్లో భాగంగా రిమాండ్‌కు తరలించారు.

# తాబేలు సంరక్షణ మన బాధ్యత



**కవిటి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** తాబేళ్ల సంరక్షణ మన అందరి బాధ్యతని ట్రీ ఫౌండేషన్ జిల్లాకోఆర్డినేటర్ సోమేశ్వరం అన్నారు. మండలం లోనిఇద్దువాని పాలెం గ్రామంలో ట్రీ ఫౌండేషన్ మరియు అటవీ శాఖ కలిసి ఇద్దువానిపాలెం మత్స్యకారులయువతలకి మరియు మహిళలకి సముద్ర తాబేలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సోమేశ్వర మాట్లాడుతూ ముఖ్యంగా సముద్ర తాబేలు తన ప్రయాణాన్ని సాగించడానికి సిద్ధంగా ఉన్నాయి .అందుకని మత్స్యకారులకి వేట చేసే విధానంలో వలలో చిక్కుకొని తాబేలు మృత్యువాత పడుతున్నాయి. అందుకుగాను అటవీ శాఖ మరియు ట్రీ ఫౌండేషన్ ముందుగా మత్స్యకారులకి సముద్ర తాబేలు ఆవశ్యకత వాటి ఉపయోగాలు సముద్ర పరిశుభ్రత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవీశాఖ బీట్ ఆఫీసర్ రవికుమార్ ట్రీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కే సోమేశ్వరరావు,ఎఫ్ డి ఓ ఇచ్ఛాపురం ముసలి నాయుడు మరియు వివిఫ్ లు ,ఎంఎఫ్సి ప్రెసిడెంట్లు మరియు మత్స్యకారులు పాల్గొన్నారు.

# విజయదశమి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

## http://durgautsav.అవ్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి - ఏ సి పి లక్ష్మణ మూర్తి

**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** విజయదశమి ఉత్సవాల నిర్వాహకులందరూ ౖహ్ట్ జూం:// ఎబతీస్తుౖబయ్ఖజ.అవ్ వెబ్‌సైట్‌లోని సింగిల్ విండో ఆన్‌లైన్ అనుమతి వ్యవస్థ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని నగర ఏ సి పి ఆదేశించారు.

**పాటించాల్సిన నియమ నిబంధనలు:**

దుర్గాదేవి మండపాల నిర్వాహకులు https:// durgautsav.అవ్ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసేటప్పుడు నిర్వాహకుడు/కమిటీ పేరు, సంప్రదింపు నంబర్లు, మండపం ఏర్పాటు చేయనున్న ఖచ్చితమైన ప్రదేశం, మండపం ఏర్పాటు చేసే కాలవ్యవధి, నిర్వహించనున్న కార్యక్రమాలు, అంచనా జనసమూహం, విద్యుత్ మరియు అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, జజుఎ, సౌండ్ సిస్టమ్ మరియు నిమజ్జనానికి సంబంధించిన వివరాలను పూర్తిగా, సరైన విధంగా నమోదు చేయాలి. అనుమతి లేకుండా లేదా నిర్దిష్ట ప్రదేశానికి ప్రత్యేక అనుమతి పొందకుండా ప్రజా రహదారులు, వాహనాల రాకపోకలకు కేటాయించిన మార్గాలు, ఫుట్‌పాత్‌లు లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేయరాదు. మండపం వల్ల వాహనాలు మరియు పాదచారుల రాకపోకలకు ఆటంకం కలగకూడదు. ఆసుపత్రులు, పాఠశాలలు, అగ్నిమాపక కేంద్రాలు, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ఇతర అత్యవసర సేవలకు వెళ్లే మార్గాలను అడ్డుకోరాదు. విద్యుత్ వైరింగ్‌ను సరైన ఇన్సులేషన్‌తో సురక్షితంగా ఏర్పాటు చేయాలి. వదులుగా ఉన్న, దెబ్బతిన్న




లేదా బలహీనమైన వైర్లను ఉపయోగించరాదు. షార్ట్ సర్క్యూట్లు మరియు అగ్ని ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్ కనెక్షన్లపై అధిక లోడ్ వేయరాదు. మండపం లోపల మరియు చుట్టుపక్కల, ముఖ్యంగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో మరియు రాత్రి వేళల్లో తగినంత వెలుతురు ఉండేలా చూడాలి. అవసరమైన చోట జజుఎ కెమెరాలను ఏర్పాటు చేయాలి. వీలైనంతవరకు ఒక కెమెరా మండపం లోపలి భాగం/విగ్రహం ప్రాంతాన్ని, మరొక కెమెరా బయటి భాగం/ప్రవేశ ద్వారాన్ని కవర్ చేసేలా ఏర్పాటు చేయాలి. ఉత్సవాల మొత్తం కాలవ్యవధిలో అవి పనిచేసే స్థితిలో ఉండాలి. రాత్రి వేళల్లో భద్రతను నిర్ధారించేందుకు బాధ్యతగల వ్యక్తి/వ్యక్తులు తప్పనిసరిగా మండపం వద్ద బస చేయాలి. లౌడ్‌స్పీకర్లు/సౌండ్ సిస్టమ్‌లను వినియోగించాలనుకుంటే అవసరమైన అనుమతి పొందాలి. నిర్దేశించిన శబ్ద పరిమితులు మరియు అనుమతించిన సమయాల్లో మాత్రమే వాటిని వినియోగించాలి. సమీప నివాస ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు ఇతర సున్నిత ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా శబ్ద తీవ్రతను నియంత్రించాలి. ప్రజలు, గృహ యజమానులు, దుకాణదారులు లేదా వాణిజ్య సంస్థల నుంచి బలవంతంగా విరాళాలు/చందాలు వసూలు చేయరాదు. విజయదశమి/దసరా ఉత్సవాల పేరుతో నిర్వాహకులు, వాలంటీర్లు లేదా ఇతర వ్యక్తులు ఎవరినీ బెదిరించడం, ఒత్తిడి చేయడం లేదా బలవంతంగా డబ్బు వసూలు చేయడం చేయరాదు. నిమజ్జనం తేదీ, సమయం, ఊరేగింపు మార్గం, నిమజ్జనం చేసే ప్రదేశం, ఊరేగింపులో పాల్గొనే భక్తులు/ప్రజల అంచనా సంఖ్య మరియు వాహనాల వివరాలను నిర్వాహకులు ముందుగానే సంబంధిత పోలీస్ స్టేషన్/సబ్‌డివిజన్‌కు అందజేయాలి. నిమజ్జన ఊరేగింపును అనుమతించిన మార్గంలో, అనుమతించిన సమయాల్లో మాత్రమే నిర్వహించాలి. ముందస్తు అనుమతి లేకుండా ఊరేగింపు మార్గాన్ని మార్చరాదు. నిమజ్జన ఊరేగింపు సమయంలో మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలను సేవించరాదు. అనుమతిలో విధించిన అన్ని షరతులను పాటించే పూర్తి బాధ్యత నిర్వాహకులు/కమిటీపై ఉంటుంది. విజయదశమి/దసరా ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించబడేలా, సాధారణ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ మరియు అత్యవసర సేవలకు ఆటంకం ఏర్పడకుండా పోలీసులు ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు

## ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.వి.ఎల్. కళాభారతికి డాక్టరేట్



**సూరంపాలెం / విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న వి.వి.ఎల్. కళాభారతి ఆంధ్ర విశ్వవిద్యాలయం (విశాఖపట్నం) నుంచి డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా పొందారు. ఆమె సెప్టెంబరు 18, 2026న నిర్వహించిన పరిశోధనా మౌఖిక పరీక్ష (వైవా–వోస్)ను విజయవంతంగా పూర్తి చేశారు. విశాఖపట్నంలోని అనిల్ నీరుకొండ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (అనిట్స్) ఈఈఈ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ రావి సతీష్ మార్గదర్శకత్వంలో ఆమె ఈ పరిశోధన చేపట్టారు. "డిజైన్ అండ్ అనాలిసిస్ ఆఫ్ మల్టీపోర్ట్ డీసీ–డీసీ కన్వర్టర్స్ విత్ ఇంప్రూవ్డ్ వోల్టేజ్ గెయిన్ అండ్ రెడ్యూస్డ్ పార్ట్ కౌంట్" అనే అంశంపై ఆమె సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. కన్వర్టర్లలో విడిభాగాల సంఖ్యను తగ్గించి, అధిక వోల్టేజ్ సామర్థ్యాన్ని రాబట్టడంపై ఈ పరిశోధన దృష్టి సారించింది. ఈ సాంకేతిక పరిజ్ఞానం పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం, ఎలక్ట్రిక్ వాహనాలు మరియు ఆధునిక విద్యుత్ మార్పిడి వ్యవస్థలకు ఎంతగానో ఉపయోగపడనుంది. పీహెచ్‌డీ సాధించిన కళాభారతిని ఆదిత్య యూనివర్సిటీ యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.

# ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ కోసం అక్టోబర్ 27న ఉచిత మెగా వైద్య శిబిరం – సిటీ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు



**విశాఖపట్నం , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం నగరంలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని అక్టోబర్ 27వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, తెలిపారు. కోరమాండల్ ఫెర్టిలైజర్స్ సంస్థ ఆర్థిక సహకారంతో, 'నీ తోడు సొసైటీ' సంయుక్త సహకారంతో విశాఖపట్నం సిటీ పోలీసుల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని విశాఖపట్నం ఏఆర్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 250 మందికి పైగా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి ఉచిత వైద్య పరీక్షలు, ల్యాబ్ టెస్టులతో పాటు ఆరోగ్య మార్గదర్శకాలు, అవసరమైన వైద్య సలహాలు అందించనున్నారు. ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల ముందస్తు గుర్తింపు, అవసరమైన వైద్య పరీక్షలు మరియు తగిన వైద్య సలహాలు అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సత్కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందిస్తున్న కోరమాండల్ ఫెర్టిలైజర్స్ సంస్థకు, సహకరిస్తున్న 'నీ తోడు సొసైటీ' ప్రతినిధులకు విశాఖపట్నం సిటీ పోలీసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులందరూ ఈ మెగా వైద్య శిబిరానికి హాజరై ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఏయూ ఇన్‌చార్జి వీసీగా ఆచార్య పులిపాటి కింగ్ నియామకం - ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**ఆంధ్ర విశ్వవిద్యాలయం ( విశాఖపట్నం ), అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) ఇన్‌చార్జి ఉపకులపతిగా (వీసీ) విశ్వవిద్యాలయ ప్రస్తుత రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్‌ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు జీవో ఆర్.టి నంబర్ 323ను విడుదల చేశారు.

**అమెరికా పర్యటనలో రెగ్యులర్ వీసీ:**

ఏయూ రెగ్యులర్ వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్ ఈ నెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అమెరికాలో పర్యటిస్తున్నారు. అంతర్జాతీయ విద్యా సంస్థలతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, అధ్యాపక-విద్యార్థి మార్పిడి , అలాగే అత్యాధునిక సాంకేతిక ప్రోగ్రాములపై పరస్పర చర్చలు జరిపేందుకు ప్రభుత్వం ఆయన పర్యటనకు అధికారిక అనుమతి మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో, వీసీ పర్యటన పూర్తయ్యేంత వరకు విశ్వవిద్యాలయ పరిపాలనా బాధ్యతలను సజావుగా నిర్వహించేందుకు గాను రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్‌కు ఇన్‌చార్జి వీసీగా పూర్తి బాధ్యతలు అప్పగించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

**సత్కరించి అభినందించిన ప్రముఖులు:**

ఇన్‌చార్జి వీసీగా నియమితులైన ఆచార్య పులిపాటి కింగ్‌ను విశ్వవిద్యాలయ ఆచార్యులు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా పలువురు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు ఆయనను కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో 'మనం' దినపత్రిక ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్ నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సౌత్ ఇండియా వైస్ చైర్మన్ ఎం వి ఎస్ జి తిలక్, 'స్పై న్యూస్ ఎక్స్‌ప్రెస్' ఎడిటర్ పవన్ , 'గుడ్ మార్నింగ్ వైజాగ్' ప్రతినిధి జగదీష్ , మరియు వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆచార్య పులిపాటి కింగ్ మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి, పరిపాలన సజావుగా సాగేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

## మిట్టల్ పోర్టు ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

**అనకాపల్లి , అక్టోబర్ 13 ( మనం న్యూస్ ) :** ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా ప్రతిపాదించిన గ్రీన్‌పీల్డ్ క్యాప్టివ్ పోర్టు ప్రాంతంలో సీపీఎం బృందం పర్యటించిన వెంటనే, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. అప్పలరాజును పోలీసులు గృహ నిర్బంధం చేయడాన్ని సీపీఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి జీవనోపాధి పరిరక్షణ కోసం పోరాడటం ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల బాధ్యతని, అలాంటి హక్కులను పోలీసుల ద్వారా అడ్డుకోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావులతో పాటు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శంకరరావు, గనిశెట్టి సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు వి.వి. శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అక్టోబర్ 15న జరగనున్న మిట్టల్ పోర్టు ప్రజాభిప్రాయ సేకరణను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజల అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలుసుకోవడం తప్ప, పోలీసుల నిర్బంధాల మధ్య తంతుగా నిర్వహించడం కాదని కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజలు తమ అభ్యంతరాలను వెల్లడించకుండా అడ్డుకోవడం, ప్రజల పక్షాన నిలిచే నాయకులను గృహనిర్బంధంలో ఉంచడం రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులకు విరుద్ధమన్నారు. గతంలో నాతవరం ప్రాంతంలో లేటరైట్ తవ్వకాల ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా కూడా గిరిజన గ్రామాన్ని పోలీసులు చుట్టుముట్టి ప్రజలను అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రజల గొంతును వినాల్సిన పాలకులు, ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూడటం సరికాదని, అనకాపల్లి జిల్లాలో ప్రజాస్వామిక వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉందని పేర్కొన్నారు. మిట్టల్ పోర్టు నిర్మాణంతో సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల ఉపాధికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పోర్టు ప్రాంత పర్యటనలో మత్స్యకారులు తమ జీవనోపాధి, చేపల వేటకు ఎదురయ్యే ఇబ్బందులు, తీరప్రాంత పర్యావరణంపై పడే ప్రభావాల గురించి మా బృందానికి వివరించారని తెలిపారు. అభివృద్ధి పేరుతో తరతరాలుగా సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలను సంక్షోభంలోకి నెట్టడం అన్యాయమన్నారు.